## ముస్కాన్ నవనీతను సన్మానించిన జడ్పీటిసి కృష్ణయ్య యాదవ్

**మదనాపురం, నవంబరు 24 ప్రభాతవార్త :** మదనాపురం మండలం అజకొల్లు గ్రామానికి చెందిన ముస్కాన్ ఈనెల 19,20,21,22 తేదీల్లో కరీంనగర్ జిల్లాలోని అంబేద్కర్ స్పోర్ట్స్ ఇండోర్ స్టేడి యంలో కాంటినెంటల్ కరాటే ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ కరాటే చాంపియన్ పోటీలో గర్ల్స్ 13/45 కేజీల విభాగంలో పాల్గొని బంగారు పతకం సాధించింది. అదేవిధంగా కటా స్ 13/45 కేజీల విభాగంలో పాల్గొని వెండి పతకం సాధించింది అజ్జకొల్లు గ్రామానికి చెందిన నవ నీత యాదవ్. తమిళనాడు రాష్ట్రం చెన్నై పట్టణంలో సౌత్ ఇండియా బెస్ట్ ఫైటర్‌గా అవార్డును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మాఊరి అమ్మాయిలు గ్రామస్థాయి నుంచి అంతర్జాతీయ క్రీడాకారిణిగా ఎదగడం చాలా అభినందనీ యమని జడ్పీటిసి కృష్ణ యాదవ్ అభినందించారు. కార్యక్రమంలో బ్రూస్‌లీ స్పోర్ట్స్ కరాటే అకాడమి ఫౌండర్ శివయాదవ్, మండల రైతుబంధు కమిటి సభ్యులు రాములుగౌడ్, డైరెక్టర్ నరసింహులు యాదవ్, నాయకులు బోయిని శ్రీనివాసులు, కరగట్ల మల్లేష్, చింతకాయల శ్రీనివాసులు, వడ్ల బ్రహ్మయ్య, జమీల్, ఆల్లెన్న, కావలి అశోక్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థినిని అభినందిస్తున్న జడ్పీటిసి

## అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్‌గా జక్కా చంద్రశేఖర్‌రెడ్డి

**ఉప్పునుంతల,నవంబరు 24 ప్రభాతవార్త :** టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉప్పునుంతల మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్య క్షుడు జక్కా చంద్రశేఖర్‌రెడ్డికి అచ్చంపేట వ్య వసాయ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్‌గా నియామకమైనట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. మండ లంలోని పెనిమిళ్ల గ్రామానికి చెందిన జక్కా చంద్రశేఖర్‌రెడ్డి మండలం లోనే మంచి గుర్తింపు ఉన్న నాయకుడని గ్రామ పంచాయతీ పరిధిలో జరి గిన ఎన్నికల్లో నియోజకవర్గంలోనే అత్యంత మెజార్టీతో సర్పంచ్, ఎంపి టిసి, అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించి పెట్టారు. అప్పటినుంచి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు హామీ ఇవ్వడంతో అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరిగిన నియామకంలో సముచిత స్థానం కల్పించినట్లు తెలిసింది. వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలక మండలిలో వైస్ ఛైర్మన్‌గా నియామకం జరిగినట్లు తెలియడంతో మండల ప్రజలు ఆయనకు అభినందనలు తెలుపుతున్నారు.


జక్కా చంద్రశేఖర్‌రెడ్డి

## తిప్పాపూర్‌లో వేరుశనగ పంట పరిశీలన..

**ఉప్పునుంతల,నవంబరు 24 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు క్లస్టర్ పరిధిలోని తిప్పాపూర్ గ్రామంలో గురువారం వ్యవసాయ విస్తీర్ణాధికారి భరత్‌కుమార్ వేరుశనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ యాసంగిలో వేరుశనగ విత్తనాలు ఈనెలాఖరు వరకు విత్తుకోవచ్చుని విత్తనాలు వేసేటప్పుడు, వేసిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. వేరుశనగ పంటకు పొగాకు సోకే పొగాకు లద్దెపురుగు నివారణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు, సూచనలు అందించారు. యాసంగిలో ఆముదం, మొక్కజొన్న, పెసర్లు, కంది, మినుములు సాగు చేసుకోవాలన్నారు. ఆయనతో పాటు రైతులు ప్రమోద్‌సింగ్, వెంకటేశ్వరసింగ్, సుధీర్‌సింగ్‌లు ఉన్నారు.


తిప్పాపూర్‌లో వేరుశనగ పంటను పరిశీలిస్తున్న మండల విస్తీర్ణాధికారి భరత్‌కుమార్

## టిఆర్ఎస్‌లో చేరిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 24 ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ నియజకవర్గంలోని తిమ్మాజిపేట్, మరేపల్లి, బుద్దసముద్రం గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో వారికి టిఆర్ఎస్ కండువాలు కప్పి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డిలు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, రాము, అశోక్, రమేష్, కొమ్మురాజు, రవి, దిలీప్, డొక్క రమేష్, సాయికిరణ్, రమేష్, శ్రీకాంత్, పరశురాములు, గడ్డమీది రాజు, నాగరాజు, ఆంజనేయులు, వెంకటయ్య, బాలస్వామి, జంగయ్య, నాగయ్య, బంగారయ్య, శాంతయ్య, మల్లయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతు నిరసన ధర్నా

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 24 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం తెల్కపల్లి మండల కేంద్రంలో రైతు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డా. నాగం శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ ధరణి వెబ్‌సైట్ పేరుతో భూ రికార్డులను నిర్వహించే బాధ్యత ఒక విదేశీ కంపెనీకి అప్పజెప్పడం దారుణమన్నారు. ధరణిని పూర్తిగా రద్దు చేయాల్నారు. నిషేధిత జాబితాలో ఉంచిన ప్రతి గుంటను జాబితా నుంచి తొలగించి గ్రామ పంచాయతీ సభలో ఆయా గ్రామాల భూమి వివాదాలను వెంటనే పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈటవి భూములు 2006లో తెచ్చిన అటవి భూముల హక్కుల చట్టం ప్రకారం అందరికి భూమిహక్కు కల్పించాలన్నారు. అసైన్డ్ భూములకు కూడా హక్కు కల్పించే విధంగా చట్ట సవరణ చేయాలన్నారు. పట్టాభూమి యజమానికి ఏ విధమైన చట్టపరమైన ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి అర్థంరవి, నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తిమ్మాజిపేట పాండు, సీనియర్ నాయకులు నారాయణగౌడ్, బాలాగౌడ్, వెంకటయ్యగౌడ్, సంతోష్, లక్ష్మణ్, అహ్మద్‌పాషా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తెల్కపల్లిలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ధరణిపోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలి..!

**మొదటి పేజీ తరువాయి భాగం...**

వివరాలు రైతులకు అందకుండా బీ కేటగిరి అని ఇంకా వివిధ కారణాల చేత రైతులకు అనేక సమస్యలు సృష్టించి వారిని ఎన్నో వేదనలకు గురి చేస్తున్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ రద్దు చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా తెలంగాణ రైతులకు లక్షరూపాయలు రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అట్టి హామీ ఇప్పటి వరకు నెరవేర్చలేదని కావున రైతులకు లక్షరూపాయల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుజ ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు యాదయ్య, వనపర్తి పట్టణ నాయకులు చీర్ల జనార్ధన్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా భాస్కర్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి.వెంకటేష్, నాగరాజు, మన్నెం యాదవ్, పాండురావు, రాంజీ నాయక్ శాంతన్న గంధం లక్ష్మయ్య, డి.విజయ్, రవి కుమార్, ఎల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకులు దృష్టి సారించాలి

**మొదటి పేజీ తరువాయి భాగం...**

సరఫరా చేసే స్థితికి చేరుకోగలిగామని, అలాంటి ప్రతిభావంతులు, శాస్త్రవేత్తలు, విద్యా ర్థులు ఎంతోమంది మన దేశంలో ఉన్నారని ఆమె తెలిపారు. జీవితం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, దానిని మనం ఖచ్చితంగా ఎదుర్కొని తీరాలని, ఆ విధంగా విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకు వెళ్లాలని ఆమె అన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో హరితహారం కింద మొక్కలను పెంపకాన్ని చేపట్టడం, న్యాక్ రెండవ దశ గుర్తింపుకు వెళ్లడం పట్ల ఆమె అభినందనలు తెలిపారు. అదే విధంగా హైదరాబాద్ యూనవర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ బిజి రావు, పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ లక్ష్మీకాంత్ రాథోడ్‌లు మహబూబ్‌నగర్ జిల్లా పాలమూరు జిల్లాకు చెందిన వారు కావడం విశేషం అన్నారు. హైదరాబాద్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ బిజి రావు, పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ఎల్‌బి లక్ష్మీరాథోడ్‌లు మాట్లాడారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ గిరిజ మంగతాయారు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, అడిషనల్ ఎస్పీ రాములు, ఆర్డీఓ అనిల్‌కుమార్, యూనివర్సిటీ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు. అనంతరం పరిపాలన భవనం వద్ద రాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జూనియర్ రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ సభ్యులతో మాట్లాడారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే..పంటను అమ్ముకోవాలి

**మొదటి పేజీ తరువాయి భాగం...**

తేమశాతం 17 ఉండేలా రైతులు చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ రంగారెడ్డి, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్య క్షుడు జయచందర్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గిడ్డారెడ్డి, సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గుమ్మ గోవర్ధన్, స్థానిక సర్పంచ్ మహేశ్వరి, టిఆర్ఎస్ మండల నా యకులు శివుడు, కోటిరెడ్డి, నరసింహ, నీలి శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, నాగేష్, సుంకన్న, ప్రభుదాస్, వ్యవసాయశాఖ సంచాలకులు సక్రియానా యక్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిపారవశ్యంతో పులకించిన నార్లోనికుంట

### - వైభవంగా రథోత్సవం -ముగిసిన శివాంజనేయస్వామి ఉత్సవాలు


నార్లోనికుంటలో శివాంజనేయస్వామి వారి రథోత్సవాన్ని నిర్వహిస్తున్న భక్తులు
అలంకరణలో శివాంజనేయస్వామివారు
నార్లోనికుంటలో కోలాటం వేస్తున్న కళాకారులు

**దేవరకద్ర, నవంబరు 24 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలోని నార్లోనికుంటలో శివాంజనేయస్వామి రథోత్సవాన్ని గురువారం తెల్లవారుజామున అంగరంగ వైభంగా నిర్వహించారు. ఈ నెల 21 నుండి దేవస్థానంలో స్వామి వారి ఉత్సవాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగానే నార్లోనికుంట శివాంజనేయస్వామి ఉత్సవాలలో భాగంగా ప్రధానఘట్టమైన రథోత్సవాన్ని కన్నులపండువలా నిర్వహించారు. దేవస్థానం వద్ద ముందుగా రథం ముందు సాంప్రదాయరీతిలో కుంభం పోసిన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శోభాయమానంగా అలంకరించిన రథంపై స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి గ్రామ పురవీధుల గూండా ఊరేగించారు. రథాన్ని లాగడానికి పోటీపడ్డారు. సన్నాయి వాయిధ్యాలు, పురహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్చరణల మద్య స్వామివారి రథం ముందుకు కదిలింది. ఈ పవిత్ర కార్యక్రమానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. రథోత్సవం అనంతరం దేవస్థానం వద్ద స్వామివారికి భక్తులు వివిధ పూజలు నిర్వహించారు. కొంత మంది తమ మొక్కులు చెల్లించుకొన్నారు.

**ఘనంగా పల్లకిసేవ**

దేవరకద్ర మండలంలోని నార్లోనికుంటలో శివాంజనేయస్వామి రథోత్సవం అనంతరం స్వామివారి పల్లకిసేవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా స్వామి వారిని పల్లకిలో గ్రామాపురవీధుల గూండా ఊరేగించారు. ఈ సందర్బంగా గ్రామంలో కళాకారులు వేసిన భజనలు, కోలాటాలు చూపరులను బాగా ఆకట్టుకొన్నాయి. అలాగే స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, తదితర పూజా కార్యక్రమాలను కూడ నిర్వహించారు. దీంతో స్వామి వారి ఉత్సవాలు ముడిశాయి. ఈ సందర్బంగా స్వామి వారి మూల విగ్రహాన్ని వెండి ఆభరణాలు, రకరకాల పూలతో అలంకరించారు. శివాంజనేయస్వామి ఉత్సవాలలో భాగంగా దేవస్థానంలో వేదపండితుల అధ్వర్యంలో ప్రారంభమైన శివరామకోటి జపయజ్ఞ గీతాజ్ఞాన యజ్ఞం సామూహిక గీతావహనం కార్యక్రమాన్ని ముగించారు. శివరామకోటి జపయజ్ఞ సర్వాధ్యక్షులు, హైద్రాబాద్‌లోని ఘట్‌కేసర్ ఆత్మభోధ పీఠం సదానంద యోగీశ్వరుల అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని దాదాపు 4 రోజుల పాటు దేవస్థానంలో నిర్వహించారు. అలాగే అఖండభజన కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. ఉత్సవాల సందర్బంగా దేవస్థానాన్ని రంగురంగుల విద్యుత్ బల్బులతో శోభాయమానంగా ముస్తాబు చేశారు. స్వామివారి మూల విగ్రహాన్ని వివిధ వెండి ఆభరణాలు, రకరకాల పూలతో అలంకరించారు.

## ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలి..

### జిల్లా కాంగ్రెస్ నాయకులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి

**కెటిదొడ్డి, నవంబరు 24 ప్రభాతవార్త :** మండల తహసిలార్ కార్యాలయం ముందు గురువారం కెటిదొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి అధ్యక్షుడు రాజేంద్ర సమక్షంలో నిరసన చేపట్టి ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలని వినతి పత్రాన్ని తహసిల్దార్‌కు అందజేశారు. ఈ సందర్బంగా రాజేంద్ర మాట్లాడుతూ ధరణి వెబ్‌సైట్ 2017లో భూ రికార్డుల సవరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా అధునాతనమైన పద్దతిలో భూములు సరి చేస్తామని రికార్డులు సవరిస్తామని, ప్రతి గుంటకు భూమి హక్కు కల్పిస్తామని ధరణి పేరుతో ఒక వ్యవస్థ పెట్టారు. 2018 మేలో ముఖ్యమంత్రి స్వయంగా కొత్త పుస్తకాల పంపిణీ లాంఛనంగా ప్రారంభించారు. అప్పటి నుండి తరతరాలుగా భూమిహక్కు కలిగి ఉండే హక్కు పత్రాలు కూడా ఉండే భూమి అనుభవిస్తున్న వారి కష్టాల ప్రభుత్వం ఇప్పటివరకు రైతుల భూమిహక్కు పత్రాలు ఇవ్వకపోగా భూమి కలిగి ఉండి కూడా రైతు బ్యాంకు రుణాలు రాకపోవడం, అవసరానికి అమ్ముకుందామంటే అవకాశం లేకపోవడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీలు అనగా విత్తనాలు, ఎరువులు వ్యవసాయ పరికరాలు అందకపోవడం ప్రభుత్వం చేసిన తప్పిదం అన్నారు. ప్రతిఏటా రెండు పంట కాలాలకు భూములు కౌలు చేసుకునే రైతులకు హక్కు కలిగించే విధంగా గ్రామస్థాయిలో కౌలు రైతులను గుర్తించి ప్రభుత్వం ఇచ్చే అన్ని రాయితీలు వారికి అందే విధంగా వ్యవస్థ తీసుకోవాలి. అదే విధంగా పట్టాభూమి యజమానికి ఏ విధమైన చట్టపరమైన ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. 2004లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన పాలసీని అమలు చేయడానికి ప్రతి ఎకరం సర్వేచేసి రైతుల భూమి విస్తీర్ణాన్ని నిర్ధారించి రాష్ట్ర శాసనసభలో వెంటనే భూమి టైటిల్ గ్యారంటీ చట్టం తేవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొండారెడ్డి, మైలగడ్డ నరసింహులు, సాయికుమార్, కుచినెర్ల నర్సింహులు, రంగాపురం తిమ్మప్ప, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్‌ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

**ఇటిక్యాల, నవంబరు 24 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దుచేసి పాత భూరికార్డుల విధానం అమలు చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, అలంపూర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్ష్మీనారాయణరెడ్డిలు డిమాండ్ చేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ధరణి పోర్టల్ ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని మండల కేంద్రాల్లో నిరసన వ్యక్తం చేయాలని పిలుపునివ్వగా అందులో భాగంగా తహసిల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి తహసిల్దార్ సుబ్రహ్మణ్యంకు వారు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రెండేళ్లక్రితం ధరణి పోర్టల్‌ను అమల్లోకి తెచ్చి సామాన్య రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని భూసమస్య కోసం మీసేవా కేంద్రాల్లో ప్రభుత్వానికి డబ్బులు చెల్లించి దరఖాస్తు పెట్టుకున్న పలు రకాల కారణాలతో రైతుల భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని ధరణి పోర్టల్ రైతులకు శాపంగా మారిందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే ధరణి పోర్టల్‌ను రద్దుచేసి పాత భూహక్కుల రికార్డుల విధానాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేవారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహులుయాదవ్, అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి సర్పంచ్ రవి, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్యామ్, మాజీ ఎంపిటిసి రవిప్రకాష్, వెంకటేష్, వెంకటన్న, పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.


తహసిల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

## రెండు పడకల ఇళ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి..

**మొదటి పేజీ తరువాయి భాగం...**

ఇప్పటి వరకు రూ.11,990 కోట్ల బిల్లులు చెల్లించామని నిధులకు ఎలాంటి కొరతలేదని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తుది దశ నిర్మాణంలో ఉన్న 40 వేల రెండు పడక గదుల పనులు వేగవంతంగా పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పురోగతిని జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ వేగవంతం చేయాలని, ప్రతి నెలలో పురోగతిపై సమీక్షలు నిర్వహించి 2023, జనవరి 15వ తేదీ నాటికి ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ మాట్లాడుతే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక తుది దశలో ఉన్న ఇండ్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై జిల్లాకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అమలు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో పంపిణీ కి సిద్దంగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని తేదీ నిర్ధారించి పంపిణీ చేయాలని ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష, అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపేటలో..** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు రెండు పడకల ఇళ్ల నిర్మాణం పనులు పూర్తిచేసి లబ్దిదారులకు అప్పగించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి కలెక్టర్‌లను ఆదేశించారు. గురువారం ఉదయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, ప్రత్యేక కార్యదర్శి సోమేశ్‌కుమార్, ప్రత్యేక కార్యదర్శి సునీల్‌శర్మతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, రోడ్లు భవనాల శాఖ అధికారులతో రెండు పడకల ఇళ్ల నిర్మానంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు రెండు పడకల ఇళ్ల నిర్మాణాలు చేపట్టి ఉచితంగా ఇచ్చేందుకు బృహత్తర కార్యక్రమం చేపట్టిందన్నారు. రాష్ట్రంలో 2.91 లక్షల ఇళ్లనిర్మాణం చేపట్టేందుకు రూ. 18 వేల కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలో గ్రామాల్లో ఇప్పటికే 1.29 లక్షల ఇళ్లు ప్రారంభించి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 62 వేల ఇళ్లు పూర్తయ్యాయని వాటికి మౌలిక సదుపాయాలు అయిన రోడ్డు, విద్యుత్, మంచినీరు, డ్రైన్ వంటి సౌకర్యాలు పూర్తిచేసి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్‌లపై ఉందన్నారు. లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని దారిద్ర్య రేఖకు దిగువన ఉండి తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి అద్దె భవనాల్లో నివసిస్తున్న వారు అర్హులని తెలిపారు. ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ మాట్లాడుతూ ఆయా జిల్లాలలో లక్ష్యంగా పెట్టుకున్న రెండు పడకల ఇళ్ల నిర్మాణ పనుల్లో ఇప్పటికే టెండర్ పూర్తయి నిర్మాణ దశలో ఉన్న వాటిని జనవరి 15లోగా పూర్తిచేసేందుకు ఒక నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. నిర్మాణం చివరి దశలో ఉన్న వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మౌలిక సదుపాయాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ మయాంక్ మిత్తల్, అదనపు కలెక్టర్ రెవెన్యూ పద్మజారాణి, పిడి డిఆర్‌డిఓ గోపాల్‌నాయక్, ఆర్డీఓ రాంచందర్, ఇఇపిఆర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**నాగర్‌కర్నూల్‌లో...** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం చేపట్టిన రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం పనులు పూర్తిచేసి లబ్దిదారులకు అప్పగించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, ప్రత్యేక కార్యదర్శి సునీల్‌శర్మతో కలిసి హైదరాబాద్ నుండి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, రోడ్లు, భవనాల శాఖ అధికారులతో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంపై సమీక్షించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలు చేపట్టి ఉచితంగా ఇచ్చేందుకు బృహత్తర కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. రాష్ట్రంలో 2.91 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు రూ. 18 వేల కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మున్సిపాలిటీలు, గ్రామాల్లో ఇప్పటికే 1.29 లక్షల ఇళ్లు నిర్మాణం ప్రారంభించి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 62 వేల ఇళ్లు పూర్తయ్యాయని వాటికి రోడ్డు, విద్యుత్, మంచినీరు, డ్రైన్ వంటి సౌకర్యాలు పూర్తిచేసి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉందన్నారు. 2023 జనవరి 15వ తేదీలోపల ఏమైనా చిన్నచిన్న పనులు ఉంటే పూర్తి చేయించి మౌలిక వసతులు కల్పించి లబ్దిదారులను ఎంపిక చేసి అప్పగించే విధంగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో 2,871 రెండు పడకల ఇళ్ల నిర్మాణానికి లక్ష్యంగా పెట్టుకోగా 881 ఇళ్లకు టెండర్ పూర్తి అయ్యిందని వాటిలో 668 ఇళ్లనిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని మిగిలిన వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు మనుచౌదరి, మోతీలాల్, పిఆర్‌ఈఈ దామోదర్‌రావు, ఆర్అండ్‌బి ఈఈ భాస్కర్, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి అనిల్‌ప్రకాష్, డిఆర్‌డిఓ నర్సింగరావు, డిపిఓ కృష్ణ, ఆర్డీఓలు రాజేష్‌కుమార్, నాగలక్ష్మి, పాండునాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆంజనేయస్వామి జల్దిబిందె మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కోయిల్‌కొండ, నవంబరు 24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని శేరివెంకటాపూర్ గ్రామంలో ఆంజనేయస్వామి జల్దిబిందె మహోత్సవ కార్యక్రమం గురువారం కన్నుల పండువగా సాగింది. స్వామివారి జల్దిబిందె మహోత్సవ కార్యక్రమంలో నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి భాజా భజంత్రీలతో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డితో గ్రామస్తులంతా నదీ తీరానికి చేరుకుని గంగామాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గంగాజలంతో భక్తులు నృత్యాలు చేస్తూ ఆటపాటలతో ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నవోదయ విద్యాసంస్థల అధినేత ఎస్. రవిందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ సుందరమమ్మ మోహన్‌రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.



## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,నవంబరు24 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు గురువారం 1378 కింటాళ్ళ సోనాధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2209 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1509 ధర పలికింది. అలాగే 134 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1906 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1639 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## తీలేరులో రెస్టారెంట్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు



**దేవరకద్ర,నవంబరు 24 ప్రభాతవార్త:** దేవరకద్ర సమీపంలోని తీలేరు గేటు వద్ద గురు వారం దుర్గాభవాని ఫ్యామిలి రెస్టారెం ట్‌ను టీపీసీసీ ఆర్గ నైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్బంగా వారు రెస్టారెంట్‌లో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల నేత కిషన్‌రావు, కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రాఘవేందర్‌రెడ్డి, అంజి ల్‌రెడ్డి, రంజిత్ గౌడ్, కేశవులు, కేపీఆర్ యూత్ అధ్యక్షుడు రాజు, వాకిటి అంజనేయ లు, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మెరికల్లాంటి క్రీడాకారులను తయారు చేస్తాం..

**మొదటి పేజీ తరువాయి భాగం...**

డిసెంబర్ 1వ తేదీ నుంచి వాలీబాల్ అకాడమి కోసం క్రీడాకారుల ఎంపిక కొనసాగుతుందని, అర్హులైన క్రీడాకారులు అకాడమి ఎంపికలకు హాజరు కావాలన్నారు. 14 నుంచి 18 సంవత్సరాల వయసు లోపు బాల, బాలికల ఎంపికలో మెరుగైన ప్రదర్శన చేసిన క్రీడాకారులను అధికారులు ఎంపిక చేస్తారని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడాకారులను తయారు చేసేందుకు అధికారులు నిరంతరం కృషి చేయాలని ఈ సందర్బంగా మంత్రి సూచించారు. ఎలాంటి అదనపు సదుపాయాలు అవసరమైనా కల్పించి అత్యుత్తమ క్రీడాకారులను తయారు చేస్తామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో బాక్సర్ నిఖత్ జరీన్, టేబుల్ టెన్నిస్ ప్లేయర్ ఆకుల శ్రీజ, దేశంలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఇచ్చే ప్రతిష్టాత్మక అర్జున అవార్డుకు ఎంపికయ్యారని, చక్కటి సౌకర్యాలు కల్పించడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం క్రీడలకు పెద్దపీట వేస్తూ ఉందని ఈ సందర్బంగా మంత్రి స్పష్టం చేశారు.

## లక్ష్యాలు సాధించేలా బ్యాంకర్లు సహకారమందించాలి..

**మొదటి పేజీ తరువాయి భాగం...**

లక్ష్యాలను సాధించేలా సహకారం అందించాలని ఆయన కోరారు. వచ్చే ఆర్థిక సంవత్సరం మార్చి వరకు వేచి చూడకుండా స్వయం సహాయక మహిళా సంఘాలకు సంబంధించిన రుణాలను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ స్పాన్సర్ పథకాలు సక్రమంగా అమలయ్యేలా చూడాలని అన్నారు. ఎస్సీ కార్పోరేషన్ రుణాలు గ్రౌండింగ్‌పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలన్నారు. పామాయిల్, పట్టు పరిశ్రమ వంటి వాటికి అత్యంత ప్రాధ్యాతనిచ్చి రైతులకు రుణాలు ఇచ్చి సహకారం అందించాలన్నారు. ఆర్‌బిఐ ఎల్డీఓ తేజదీప్తభహార, నాబార్డు డిజిఎం ఎంవివిఎస్ శ్రీనివాస్‌రెడ్డి, ఎపిజివిబి ఆర్ఎం సుభాష్, యుబిఐ చీఫ్ మేనేజర్, డిసిసిబి సీఈఓ లక్ష్మయ్య, పరిశ్రమల జిల్లా మేనేజర్ బాబురావు, పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి మధుసూదన్‌గౌడ్, డిఆర్‌డిఓ యాదయ్య, డిటిడిఓ చత్రునాయ్, డిబిసిడబ్ల్యూఓ ఇందిర, మత్స్యశాఖ ఏడి రాధోరోహిణి తదితరులు ఉన్నారు.

## పోడు భూముల దరఖాస్తులు సిఫారసు చేయండి

**మొదటి పేజీ తరువాయి భాగం...**

అర్హత ఉన్న గిరిజనులకు పట్టాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర వివరాలతో సిఫార్సు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు మనుచౌదరి, మోతిలాల్, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి అనిల్‌ప్రకాష్, డిపిఓ కృష్ణ, ఆర్డీఓలు నాగలక్ష్మి, రాజేష్‌కుమార్, పాండునాయక్‌లు పాల్గొన్నారు.

## వెల్టూరులో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**ఉప్పునుంతల, నవంబరు 24 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు గ్రామంలో గురువారం కళ్యా ణలక్ష్మి చెక్కులను టిఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులను ఆదుకోవడమే కెసిఆర్ లక్ష్యమని కెసిఆర్ హయాంలో చేపట్టిన సం క్షేమ పథకాలతో ప్రజలు ఎంతో సుబిక్షంగా ఉన్నారన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలతో సీఎం కెసిఆర్ పేద కుటుంబాలకు పెద్దకొడుకు లాంటివారని ఆయన పేర్కొన్నారు. ఈపంపిణీ కార్యక్రమం లో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పద్మనా భరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బాలరాజు, రమేష్, అయ్యవారిపల్లి భగవంతు, రాములు, గౌస్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహం చట్టరీత్యా నేరం

## ●సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం: ఎస్సై వెంకటేష్‌గౌడ్

**ఖిల్లాఘణపురం, నవంబర్ 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సూరాయిపల్లి గ్రామంలో గ్రామస్తులకు ఎస్సై వెంకటేష్‌గౌడ్ బాల్య వివాహాలపై, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్య నేరమని బాల్య వివాహాలు చేసిన ప్రోత్స హించిన కేసు నమోదు చేసి చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. వివాహాలు చేయాలంటేఆడపిల్లలకు 18సంవత్సరాలు, మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండి ఉండాలని అన్నారు. బాల్య వివాహాలు చేస్తే అనేక సమస్యలు తలెత్తుతాయని గుర్తు చేశారు. గ్రామాల్లో సైబర్ నేరాల బారిన పడి మోసపోవద్దని గ్రామస్తులకు సూచించారు. బ్యాంకు ఖాతాకు సంబందించిన వివరాలు ఇతరులకు తెలియజేయవద్దని సూచించారు. ఖాతాదారులు బ్యాంకు ఖాతా వివరాలు అపరిచిత వ్యక్తులకు తెలియజేయవద్దని అన్నారు. యువకులు లోన్ యాప్‌ల ద్వారా రుణాలు తీసుకొని ఇబ్బందులు పడరాదని సూచించారు. సైబర్ నేరగాళ్ల నిమిషాల్లో ఖాతాల్లోని డబ్బులను ఖాజేస్తారని ప్రజలు



బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై వెంకటేష్‌గౌడ్

అప్రమత్తంగా ఉండి ఏటీఎం కార్డు వివరాలు ఓటీపీ వివరాలు అకౌంట్ నెంబర్లు ఇతరులతో పంచుకోరాదని అన్నారు. సైబర్ నేరగాల చేతిలో మోసపోతున్నట్లు గుర్తిస్తే 1930 కు ఫోన్ చేసి పోలీసులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలస్వామి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**శ్రీరంగాపురం, నవంబర్ 24 ప్రభాతవార్త:** టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఏఐసీసీ కార్యదర్శి, క్రమశిక్షణ కమిటీ చైర్మెన్ డా.చిన్నారెడ్డి ఆదేశాల మేంకు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రజా సమస్యలపై నిరసన తెలియజేయడం జరిగింది. తదనంతరం తహసిల్దార్ అబ్రహం లింకన్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, టీపీసీసీ బీసీ విభాగం ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, కంబలాపురంఎంపీటీసీ ఎల్లస్వామి, వనపర్తి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు గంధం



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాజశేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి.రాములు యాదవ్, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, శ్రీధర్ సాగర్, వెంకటేష్ సాగర్, మండల సీనియర్ నాయకులు బొక్కలయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.గంగాధర్ యాదవ్, రైతు కమిటీ అధ్యక్షుడు రాములు యాదవ్, మండల బీసీ విభాగం అధ్యక్షులు రాజాగౌడ్, ఎస్సీ విభాగం అధ్యక్షులు భీమన్న, మండల సోషల్ మీడియా కన్వీనర్ పురుషోత్తం యాదవ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు మద్దిలేటి, రామరాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఖరికి నిరసనగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన

**ఉప్పునుంతల, నవంబరు 24 ప్రభాతవార్త:** రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డా. వంశీకృష్ణ సూచనల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులర్పించి అక్కడి నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డి మాట్లాడుతూ రైతులు పడుతున్న ఇబ్బందుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పిడి యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఈ సంవత్సరం కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రత్యామ్నయంగా నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ శైలేంద్రకుమార్‌కు అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డితో పాటు జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ వేముల నర్సింహారావు, ఎంపిపి, మాజీ ఉపాధ్యక్షుడు కాల్వ గోవర్ధన్‌రెడ్డి, వెల్టూరు ఎంపిటిసి రెడ్డి రెడ్డి రంగారెడ్డి, తిప్పర్తి జగన్‌మోహన్‌రెడ్డి, కిసాన్‌సెల్ అధ్యక్షులు గోపిరెడ్డి రమేష్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరి శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసులు, యాదిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వెల్టూరు రేణయ్య, కృష్ణ, చంద్రమౌళి, మహేష్, శేఖర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, కట్టశ్రీనివాస్‌రెడ్డి, వార్డు మెంబర్లు భాస్కర్, మేడమోని భాస్కర్, తిరుపతయ్య, శేఖర్‌యాదయ్య, సుభాష్‌రెడ్డి, వెంకటయ్య, సాయి, భాస్కర్‌రెడ్డి, నాగయ్యగౌడ్, అన్ని గ్రామాల, పార్టీల కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

# ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా నోడల్ అధికారి



విద్యార్థుల ప్రతిభను పరీక్షిస్తున్న జిల్లా నోడల్ అధికారి వరలక్ష్మీ

**శ్రీరంగాపురం, నవంబర్ 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగరాల ప్రాథమిక పాఠశాలను గురువారం జిల్లా నోడల్ అధికారి వరలక్ష్మీ సందర్శించడం జరిగింది. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా 3వ తరగతి గణితం సబ్జెక్టులో విద్యార్థుల ప్రతిభను పరీక్షించి, పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని అన్నారు. మౌలిక వసతులకల్పన, నాణ్యమైన భోజనం అందజేత, ఆంగ్ల విద్యా బోధన తదితరఅంశాలపై ప్రవేశాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తితోనే ముక్తి



భజన పరులను సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, నవంబర్ 24, ప్రభాతవార్త:** భక్తితోనే ముక్తి లభిస్తోందని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని 30 రోజులు కార్తీక భజనలతో భక్తి పరవశ్యంతో కొనసాగాయి. చివరి రోజు బుధవారం అఖండ భజనలు భూపతిరెడ్డి నివాసంలో భజనపరులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆంజనేయస్వామి దేవాలయంలో ముగింపు వేడుకల సందర్భంగా హనుమాన్‌చాలీసా, గీతా పారాయణంతో పాటు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి నెల రోజుల పాటు కార్తీక మాస భజనల్లో భాగంగా భక్తులు, భజనపరులను శాలువాలతో ఘనంగా సన్మానించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ భక్తిద్వారానే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, నెల రోజుల పాటు కార్తీక మాస భజనలు నిర్వహించిన భజనపరులను అభినందించారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, కిషన్‌రావు, పూరివజ్రలింగం, వీరారెడ్డి, రామాచారి, నాగయ్య, శశిపాల్‌రెడ్డి, రంగయ్య, నారాయణరెడ్డి, సత్య నారాయణ, అంజయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పోరుబాట విజయవంతం



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, నవంబర్ 24, ప్రభాతవార్త:** టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ఇచ్చిన పిలుపును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయవంతం చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అక్రమాలపై తహసీల్దార్ చంద్రశేఖర్‌కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. అనంతరం మోతిలాల్‌నాయక్ మాట్లాడుతూ నిషేధిత జాబితలో ఉన్న ప్రతి గుంటను జాబితాలోకి తీసుకొచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ధరణి వెబ్‌సైట్‌ను ప్రైవేటు వ్యక్తుల్లో పెట్టడం దారుణమని, పూర్వ విధానాన్ని అమలు చేసి ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పర్వత్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, రషీద్, పుల్లయ్య, శ్రీనివాస్‌యాదవ్, రమేష్, మధుసూదన్‌రెడ్డి, ఎర్ర శ్రీను, కొండలుయాదవ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి రోడ్డు పనులు ప్రారంభం

**వెల్దండ, నవంబర్24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గాజులోనిబావి తాండ ప్రజల ప్రయాణ సౌకర్యార్థానికి కృషి చేస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రామ సర్పంచ్ శ్రీనునాయక్‌తో కలిసి ఐక్యత ఫౌండేషన్ మెంబర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికి గ్రామీణ ప్రాంతాలకు సరైన రోడ్డు మార్గాలు అందుబాటులో లేక ప్రయాణీకులు, ప్రజలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల ప్రయాణ సౌకర్యార్థం కల్పించడానికి అన్ని విధాల కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చందర్, లక్ష్మణ్‌నాయక్, శక్రు, పాండు, నర్సింగ్, పంతు, కృష్ణ, రాజు, దేవేందర్, లక్ష్మణ్, రవి, సుమన్‌తోపాటు ఫౌండేషన్ సభ్యులు మల్లయ్య, కొండలు, రమేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.



మట్టి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

## శానిటేషన్ మిషన్స్‌కు పూజ కార్యక్రమం



పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది

**శ్రీరంగాపురం, నవంబర్24 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో శానిటేషన్ వర్క్‌కు సంబందించిన ఫాగింగ్ మిషన్, గ్రాస్ కటింగ్ మిషన్, స్ప్రే పంపు మిషన్స్‌కు గురువారం పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదే విధంగా ఆ మిషన్స్ ఏవిధంగా పని చేస్తామని వాటిపై పూర్తిస్థాయిలో గ్రామ పంచాయితీ సిబ్బందికి శిక్షణ, అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినిలారాణి, ఉపసర్పంచ్ శివసాగర్, పంచాయితీ కార్యదర్శి నందకిషోర్, షీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు బంధు వెంటనే ప్రవేశపెట్టాలి

◆తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ యూనియన్ డిమాండ్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు గిరిబాబు

**గద్వాల రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గ్రంథాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు గిరిబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్‌లో ఉన్న జర్నలిస్టులకు జర్నలిస్ట్ బందు ప్రవేశ పెట్టాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు వృత్తిలో ఎలాంటి జీత భత్యాలు లేకుండా వీధులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ ఎప్పటికప్పుడు సమస్యలు చేరవేస్తూ ఎల్లవేళలా వీధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు జర్నలిస్టు బంధు ప్రవేశపెట్టాలని కోరారు. అదే విధంగా వర్కింగ్ లో ఉన్న జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్టీసీ బస్సుపాసులు కుటుంబానికి వర్తించేలా చేయాలని తెలిపారు. ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, గౌరవఅధ్యక్షుడు సి.రామన్‌గౌడ్, వైస్ ప్రెసిడెంట్ రవి కుమార్, కమిటీ సభ్యులు కేబీ తిమ్మప్ప, రామాంజనేయులు, భీమేష్, పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణం స్థల పరిశీలన



క్రీడాప్రాంగణం కొరకు స్థం పరిశీలిస్తున్న తహసీల్దార్ షేక్‌చాంద్‌బాష

**అమరచింత, నవంబర్ 24 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపాల్ కేంద్రంలోని అమరచింత కొత్త తాండాలో గురువారం అమరచింత మండల తహసిల్దార్ షేక్‌చాంద్ బాష సర్వే నెంబర్ 272 భూమిలో క్రీడాప్రాంగణం స్థల పరిశీలన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడలను ప్రోత్సహించడానికి గ్రామాలలో క్రీడాప్రాంగణాల ఏర్పాటు చేస్తుందని అందులో భాగంగా స్థల పరిశీలన చేశానని తహసిల్దార్ తెలిపారు. అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న క్రీడాప్రాంగణాల ఏర్పాటుకు పార్టీలకు అతీతంగా సహకరించాలని తహసిల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గోపాల్, వీఆర్ఏలు మునిస్వామి, గోవర్ధన్ ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**వెల్దండ, నవంబర్24, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన గుర్రం కళమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినది. గురువారం టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి కళమ్మ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, సింగిల్‌విండో డైరెక్టర్ నాగులు నాయక్, వార్డు సభ్యులు భుజంగం, రాఘవరెడ్డి, రాజశేఖర్, వినోద్, గిరి, చింటు, జంగయ్య, కొండల్, నర్సింహ్మారెడ్డి, కృష్ణయ్య, శివకుమార్, సుమన్ నాయక్, తదితరులు ఉన్నారు.



# గ్రామాల అభివృద్ధిపై అధికారులు దృష్టి సారించాలి

◆ జడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి

**అమరచింత, నవంబర్ 24 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్దిలో అధికారులు పర్యవేక్షణ ఎప్పటికప్పుడు చేసి గ్రామాల అభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టాలని వనపర్తి జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం అమరచింత మండల పరిధిలోని ధర్మాపూర్, నాగల్‌కడుమూర్ గ్రామంలో అవెన్యూ ప్లాంటేషన్, నర్సరీ, క్రీడాప్రాంగణాలను పరిశీలించారు. పనులను వేగవంతంగా చేయాలని ఆయన అధికారులకు సూచించారు. అలాగే రోడ్డు పక్కన హరితహారం మొక్కలకు నీరుపట్టడం లేదని రహదారిలో మొక్కలు ఎండిపోతున్నాయని ఆయన అన్నారు. హరితహారం మొక్కలపై నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతి, ఎంపీఓ నర్సింహులు, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.



రోడ్డు పక్కన హరితహారం మొక్కలను పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి

# వాల్మీకుల రిలే నిరాహార దీక్ష

◆వాల్మీకుల దీక్షకు మద్దతు తెలిపిన వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

**వనపర్తి టౌన్, నవంబర్24 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో జరుగుతున్న వాల్మీకుల రిలే నిరాహార దీక్ష కు గురువారం వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు చేసేటువంటి దీక్ష న్యాయపరమైనదని మీకు పూర్తి మద్దతు నావంతుగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి దృష్టిలో ఉంది గనుక మరోసారి మంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. వాల్మీకులను ఎస్టీలో కలపడానికి తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చ ఎంత ఉందని అందులో భాగంగా చెల్లప్ప కమిటీని ఏర్పాటు చేసి నివేదికను కేంద్రానికి పంపిన ఘనత కేసీఆర్ ది అని తెలంగాణ ప్రభుత్వాన్ని గానీ కేంద్ర ప్రభుత్వం కుంటి సాకులతో దాన్ని వెనక్కి తిప్పి పంపిందని మరోసారి రాష్ట్ర కేబినేట్ తెలంగాణ ప్రభుత్వం నివేదికను పంపడానికి సిద్దంగా ఉందని తెలిపారు. మంత్రి నిరంజన్ రెడ్డి అనేకసార్లు వాల్మీకుల సమస్యల పై ముఖ్యమంత్రితో చర్చించడం వాల్మీకుల రాష్ట్ర సంఘ నాయకులను ముఖ్యమంత్రికి కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐక్యకార్యరణ కమిటీ సభ్యులు వేణుగోపాల్ నాయుడు, టీకె కురుమన్న, నీలస్వామి, రాష్ట్ర మార్క్ పెడ్ డైరెక్టర్ విజయ్‌కుమార్, తాటి పాముల వెంకటయ్య, పెద్దముక్కుల రవి, నరేష్ కుమార్, తుమ్మల రాములు నాయులు, శ్రీరంగాపురం మండల అధ్యక్షుడు సంతప్ కుమార్, వెంకటేష్ నాయుడు, ధర్మరాజు, నరేష్ నాయుడు, నాగవరం వాల్మీకి సంఘం నాయకులు అధ్యక్షులు చిన్న రాములు, రామస్వామి, వెంకటయ్య, కేశవులు, మన్యం తదితరులు పాల్గొన్నారు.



దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

# ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలి

**పెద్దమందడి, నవంబర్ 24 ప్రభాతవార్త:** పెద్దమందడి మండల కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి చిన్నారెడ్డి ఆదేశాల మేరకు పెద్దమందడి తహసిల్దార్ కార్యాలయం ముందు ధరణి, వ్యవసాయ, ప్రజా సమస్యలపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఎంఆర్ఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టుమన్నెం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ వలన రైతులు ఎక్కువగా నష్టపోతున్నారని వెంటనే ధరణి పోర్టల్ రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. అలాగే రూ.లక్ష రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి పూర్తిస్థాయిలో రుణమాఫి చేయలేదని వెంటనే రైతులకు రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పోడు భూములను వెంటనే సర్వే చేయించి రైతులకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా నాయకులు గట్టుమన్నెం, జగత్పల్లి పెంటన్న, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, బాలకిష్టన్న, వెల్టూరు రమేష్, శంకర్‌రెడ్డి, రాములు, శేఖర్ రెడ్డి, ఎండి వహీద్, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

# రైతు సమస్యలపై కాంగ్రెస్ పోరుబాట

**కల్వకుర్తి, నవంబర్24, ప్రభాతవార్త:** రైతు సమస్యలపై పోరుబాటుకై రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధమైందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి అన్నారు. పోడు భూములు, ధాన్యం కొనుగోలు, ధరణి సమస్యలపై, రైతుల రుణమాఫీ, రైతుబంధు, రైతుభీమాతో పాటు సంబంధిత అంశాలపై ధర్నాలు చేపడుతున్నట్లు తెలిపారు. గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాతో పాటు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్‌ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చి ప్రైవేటు వ్యక్తులకు కాంట్రాక్టు ఇచ్చి తెలంగాణ సంపదను కొల్లగొడుతున్నారని ఆయన పేర్కొన్నారు. పంట నష్ట పరిహారం, రుణమాఫీలపై ప్రభుత్వం ఇంత వరకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండా రైతులను ధిపాల్టర్లుగా మిగిల్చి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రైతు సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పోరుకు సిద్ధమైందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, అనిల్‌గౌడ్, తిరుపతిరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, పాండు, గోపాల్, ఆంజనేయులుయాదవ్, సైదులు యాదవ్, బండి సుదర్శన్, కరుణ్, శ్రీను, దాస్యనాయక్, శంకర్‌నాయక్, సీతనాయక్, బద్రినాయక్ తదితరులు ఉన్నారు.



వెల్టూరులోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాల



## పాఠశాల, మౌలిక వసతులు సరే..

# బోధన సిబ్బంది ఎక్కడా?

- 240 సీట్లకు గాను 109 మంది విద్యార్థులు మాత్రమే చేరిక!
- ఏడుగురు టీచర్లకు గాను ముగ్గిరితోనే బోధన
- గాడిలోపడని వెల్టూరు గురుకుల పాఠశాల విద్యాబోధన



చెత్త కుండిలో అన్నం పారబోస్తున్న విద్యార్థులు



విద్యార్థులు పారబోసిన అన్నం

**పెద్దమందడి,నవంబర్ 24 ప్రభాతవార్త:** బలహీన వర్గాలకు చెందిన బాలికల విద్యను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం రూ.లక్షలు ఖర్చు చేసి అన్ని వసతులతో కూడిన గురుకుల పాఠశాలలను మంజూరు చేస్తున్నప్పటికి టీచింగ్ స్టాఫ్‌ను నియమించకపోవడంతో విద్యార్థులు పాఠ్యాంశాల ప్రగతిలో వెనకపడే పరిస్థితి ఎదురౌతుంది.రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక చొరవతో పెద్ద మందడి మండలం వెల్టూరు గ్రామానికి మహాత్మజ్యోతిబా పూలె బీసీ బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల మంజూరైంది. పాఠశాలను ఇటీవలె మంత్రి ప్రారంభించారు. వెల్టూరు వీవర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన ఈ పాఠశాల భవనంలో మౌళిక సదుపాయాలు బాగానే ఉన్నప్పటికీ టీచింగ్ స్టాఫ్ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురౌతున్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్(పీఈటీ) పోస్టుతో కలిపి ఏడుగురు టీచర్లు ఇక్కడ విద్యాబోధన చేయాల్సి ఉండగా తెలుగు, మాథమెటిక్స్, జనరల్ సైన్సుకు సంబందించిన ముగ్గురు టీచర్లు మాత్రమే విద్యాబోధన చేయడంతో మిగతా సబ్జెక్టుల్లో పాఠ్యాంశాలు ముందుకు సాగడం లేదు. ఇది ఇలా ఉంటే పాఠశాలలో 5నుండి 8వ తరగతి వరకు 240 మంది విద్యార్థులను ఈ పాఠశాలలో చేర్చుకునేందుకు సీట్ల కేటాయింపు ఉన్నప్పటికీ 24వ తేదీ గురువారం నాటికి కేవలం 109మంది విద్యార్థులు మాత్రమే పాఠశాలలో చేరడం జరిగిందని ప్రిన్సిపల్ సుభాన్‌ఖాన్ తెలిపారు. విద్యార్థుల కోసం వండిన భోజనంలో కూడా కొంత నాన్యత ప్రమాణాలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గురువారం కొంత మంది విద్యార్థులు వారికి పెట్టిన భోజనాన్ని సగంతిని అందులో కొంత మేరకు పడివేయడం కన్పించింది.

### మెరిట్ లిస్ట్ ఆధారంగా విద్యార్థులకు ఫోన్లు చేస్తున్నాం: ప్రిన్సిపల్ సుభాన్ ఖాన్



గురుకుల పాఠశాలల సీట్ల కోసం పరీక్షలు రాసీ ఉత్తీర్ణులైన విద్యార్థినిల జాబితాను అధికారులు తమకు ఇవ్వడం జరిగిందని జాబితా ఆధారంగా విద్యార్థినిలకు తమ పాఠశాలలో చేరమని ఫోన్లు చేస్తున్నట్లు ప్రిన్సిపల్ సుభాన్‌ఖాన్ తెలిపారు. కొంతమంది జాయిన్ అవుతున్నారని మరికొందరు జాయిన్ కావడం లేదని ఆయన తెలిపారు.

### మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే సమస్యను పరిష్కరిస్తాం : జడ్పీటీసీ రఘుపతిరెడ్డి



వెల్టూరు బీసీ బాలికల గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను మంత్రి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తామని జడ్పీటీసీ రఘుపతి రెడ్డి తెలిపారు. పాఠశాలలో టీచింగ్,నాన్‌టీచింగ్ స్టాఫ్ లేకపోవడం వల్ల విద్యార్థుల అకాడమిక్ ఇయర్ నష్టపోయే అవకాశం ఉందని వెంటనే టీచింగ్ స్టాఫ్ ను తాత్కాలికంగా నియమించేలా చర్యలు తీసుకునే విధంగా మంత్రిని కోరుతామని జడ్పీటీసీ రఘుపతి రెడ్డి తెలిపారు.

# ధరణి పోర్టల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు,నవంబర్ 24 ప్రభాతవార్త:** టీపీసీసీ పిలుపుమేరకు గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్న ధర్నాలో భాగంగా పెబ్బేరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిరసన, ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ధర్నా కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ద్వారా సకాలంలో రిజిస్ట్రేషన్లు జరగడం లేదని ఇట్టి సమస్య ను వెంటనే పరిస్కరించాలని డిమాండ్ చేశారు. ఏక కాలంలో రైతు రుణమాఫి రూ.1లక్షను తక్షణం అమలు చేయాలని, సొసైటీ ద్వారా కొనుగోలు చేస్తున్న వరి ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించాలని, పోడు భూములకు పట్టాలను తక్షణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ విజయసింహ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ విజయవర్ధన్ రెడ్డి, జిల్లా యూత్ నాయకులు రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్, నాయకులు సురేందర్ గౌడ్, సర్వేష్, రాజ్ కుమార్, శివ, రణధీర్ రెడ్డి, హరిబాబు, ఆనంద్ సాగర్, నరసింహ నాయుడు, రాములు, నరేందర్, సత్యనారాయణ రెడ్డి, సునీల్ కుమార్, ఈశ్వర్ రెడ్డి, జహంగీర్, లక్ష్మీనారాణ, చందు, వినయ్, సాదిక్, సాయిప్రసాద్, సూగూరు రాజు, కాసిమ్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులు తరలివచ్చేలా తీర్చిదిద్దుతాం!

- పకడ్బందీగా సీఎం కెసిఆర్ పర్యటన ఏర్పాట్లు చేయాలి : రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్



సీఎం కెసిఆర్ పర్యటన ఏర్పాట్లను అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి

**మహబూబ్‌నగర్,నవంబరు 24 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పట్టణంలో అద్భుత పర్యాటక సొబగులకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చి పర్యాటకులు తరలివచ్చేలా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. నెక్లెస్‌రోడ్డు, శిల్పారామం, ట్యాంక్‌బండ్, సస్పెన్షన్ బ్రిడ్జి, ఐలాండ్ అభివృద్ధి, సుందరీకరణ పనులపై మంత్రి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఒకప్పుడు పర్యాటకం అంటే ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు ఇతర ప్రాంతాల నుంచి పర్యాటకులు మహబూబ్‌నగర్ తరలివచ్చేలా అభివృద్ధ చేస్తున్నామని ఆయన వెల్లడించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా చిన్నారుల కోసం సాహస క్రీడల వేదికగా శిల్పారామం, ట్యాంక్‌బండ్‌ను మారుస్తామని మంత్రి తెలిపారు. నెక్లెస్ రోడ్డు, శిల్పారామం, ట్యాంక్‌బండ్, సస్పెన్షన్ బ్రిడ్జి, ఐలాండ్ అభివృద్ధి, సుందరీకరణ పనులను సాధ్యమైనంత త్వరగా, నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

**ముఖ్యమంత్రి పర్యటనపై సమీక్ష:** వచ్చేనెల 4న మహబూబ్‌నగర్‌లో సీఎం కెసిఆర్ పర్యటన నేపథ్యంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అధికారులతో సమీక్షించారు. కలెక్టరేట్ ప్రారంభోత్సవం నుంచి బహిరంగ సభ వరకు పట్టణమంతా ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో టూరిజం ఎండి మనోహర్, అడిషనల్ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ తదితరులున్నారు.

# మిరప పంటలను పరిశీలించిన కెవికె శాస్త్రసవేత్తలు



మిరప పంటలను పరిశీలిస్తున్న శాస్త్రసవేత్తలు

**పెబ్బేరు,నవంబర్ 24 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలంలోని పెంచికలపాడు, జనంపల్లి గ్రామాలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గురువారం మిరప పంటలను కెవికె శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు పంట పొలాలను క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. ముఖ్యంగా ప్రస్తుతం మిరప పంటలలో నల్ల తామర పురుగు, కాయ తెగుళ్ళ, బూడిద తెగులు ఆశించాయని కెవికె శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి రైతులకు తెలియజేశారు. ముఖ్యంగా ఈ నల్ల తామర పురుగు అధిక మొత్తంలో మిరప తోటలను ఆశించి నష్టాన్ని కలుగజేస్తుందని రైతులకు సూచించారు. ఈ నల్లతామర పురుగు ఆకుపూత, కాయ ఆశిస్తుందని తెలిపారు. మిరప తోటలో ఈ పురుగు ఐదు కంటే ఎక్కువగా ఉంటే పూత రాలిపోవడం ఆకు వెనకభాగం గోకీరసం పీల్చడం వల్ల ఆకు ఎరుపుగా మారడం అదే విధంగా కాయ మీద ఆశించడం వల్ల పిందె కాయలు రాలిపోవడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఈమిరప పంట రైతులు ఈ నల్ల తామర పురుగుని నల్లిగా భావిస్తున్నారు కావున రైతులు ఇది గమనించినట్లయితే నల్ల తామర పురుగుకు పూతలో ఐదు కన్నా ఎక్కువగా ఉంటే పురుగుమందులు పిచికారి చేసుకోవాలని కెవికె శాస్త్రవేత్త రాజేంద్ర రెడ్డి రైతులకు సూచించారు.దీని నివారించడానికి మిరప పంట యొక్క సాల్ల మధ్యలో కూడా మందులు పిచికారి చేసుకోవాలని రైతులకు తెలిపారు. మోనోక్రోటోఫాస్ 36% ఎస్ఎల్ 400మీలీ లేదా క్లోర్ ఫైరిఫాస్ 400మీలీ లేదా రోగార్'400 మందులను మిరప పంట యొక్క సాల్ల మధ్యలో పిచాకారి చేసుకోవాలని సూచించారు. అదే విధంగా మిరప పంట నల్ల తామర పురుగు నివారణకు సంబందించిన మందులు కలిగిన కరపత్రాలను కూడా రైతులకు అందించడం జరిగింది, నల్లతామర పురుగు నివారణకు ఫిప్రోనిల్ 5%ఎస్‌సీ 400మీలీ లేదా స్పైనోసాడ్ 45% ఎస్సీ-100మీలీ, డై ఫెన్యురాన్ 50% డబ్ల్యూపీ-250మీలీ, క్లోరోఫెనర్ 10%ఎస్సీ-400మీలీ, స్పైసోటారం-200మీలీ మీమీసైంట్రానిలిప్రోల్-240 మీలీ మందులు మార్చి మార్చి పిచికారి చేసుకోవాలని రైతులకు ఆయన సూచించారు. పురుగు మందులతో పాటు వే నూనె ఎకరాక 500మీలీ తో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు.అంతేకాకుండా జీవ నాయంత్రకాలుఅయినటువంటి బవేరాబాసియాన 5మీలీ/లీటర్ వాటర్ కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఎకరాకు పసుపు, నీలిరంగు బుట్టలపు 40 చొప్పున పెట్టుకోవడం ద్వారా ఈ నల్ల తామర పురుగు ఉదృత్తిని అరికట్ట వచ్చని తెలిపారు. అంతేకాకుండా క్షేత్ర సందర్శనలో మిరప రైతులకు వేప నూనె, నీలి అట్టలను అందించడం జరిగింది. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్రమౌళి, ఏఈఓ నరేష్ పెంచికలపాడు, గ్రామ సర్పంచు గోవిందు నాయుడు, జనంపల్లి సర్పంచ్ రాజవర్ధన్ రెడ్డి,గ్రామ రైతులు నరసింహ, రవి నారాయణ, వెంకటేష్, స్వామి, స్వరాజ్యం ముకుంద నాయుడు, ఎర్రన్న, తదితర రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత



క్షవిద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,నవంబరు 24 ప్రభాతవార్త:** జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ రాష్ట్రస్థాయి ప్రదర్శనలకు ఆరు పాఠశాలలు ఎంపికయ్యాయి. జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లాస్థాయి పోటీలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ జిల్లాస్థాయి పోటీల్లో 90పాఠశాలల విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు రిపోర్టులను ప్రదర్శించారు. ప్రదర్శనను ప్రారంభించి రాజశేఖర్‌రావు, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాటాడుతూ ఆరోగ్యాన్ని రక్షించుకోవడం కోసం పర్యావరణాన్ని అర్థం చేసుకోవాలన్నారు. పర్యావరణన్ని కాపాడుకున్నప్పుడు దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో వర్థిల్లుతారన్నారు. పర్యావరణం లోపించినప్పుడు ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. సమాజ శ్రేయస్సుకు సైన్స్ మూలమని సైన్సులో వినూత్న ప్రయోగాలను రూపొందించి నాగర్‌కర్నూల్ జిల్లాకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు తమప్రాజెక్టు రిపోర్లను ప్రదర్శించారు. అందులో ఆరు ప్రాజెక్టులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి తెలియజేశారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన 6 ప్రదర్శనలను రూపొందించిన విద్యార్థుల వివరాలను సెక్టోరల్ అధికారి సతీష్‌కుమార్ తెలిపారు.కార్యక్రమంలో అకాడమి కో ఆర్డినేటర్ సురేష్‌బాబు, జడ్జిలుగావెంకటేశ్వరరావు, అరుంధతి, శిరీష, రాములు, పాఠశాల నుంచి విచ్చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. చింతలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గణేష్, అరవింద్ (ఆహారంలో పోషకాలు), తాడూరు కెజిబివి నుంచి సంధ్య,ప్రసన్న(వ్యర్థ పదార్థాల ద్వారా ఫర్టిలైజర్స్ తయారీ),కల్వకుర్తి టిటిడబ్ల్యు ఆర్ఎస్ గర్ల్స్ నుంచి విద్యార్థినిలు సహస్ర, నిచత (నీటిలో క్రిమిసంహారకాల నాశనం), పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శ్రీలత, మౌనిక (బడిలో తోట నిర్వహణ), మన్ననూరు టిటిడబ్ల్యుయుఆర్జెసి విద్యార్థులు అనిల్,కుమార్, నవీన్‌కుమార్ (ఆవరణ వ్యవస్థనుఅర్థం చేసుకోవడం), తెల్కపల్లి పాఠశాల విద్యార్థినులు వర్షిత, స్నేహరెడ్డి (మనభూమి పైన కీటకాల భవితవ్యం) ప్రదర్శనలు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. ఎంపికైన విద్యార్థులు వచ్చేనెల 9,10,11 తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు.

## శివాలయ నిర్మాణానికి చేయూత

**కల్వకుర్తి, నవంబర్ 24, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటి పరిధిలోని శివాలయ నిర్మాణానికి రూ.5లక్షల చేయూత అందిస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఇచ్చిన హామీలో భాగంగా గురువారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి ఆలయ కమిటీ సభ్యులకు రూ.1లక్ష చెక్కును అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యత ఫౌండేషన్ నుంచి విద్య,వైద్యం, ఉపాధితో పాటు ఆలయాలు, మసీదులు, చర్చిలకు తమ వంతు సహయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం రూ.2లక్షలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తర్నికల్ ఎంపీటీసీ సభ్యులు పవన్‌కుమార్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులుమాసులరమేష్‌యాదవ్, కృష్ణయ్య, మాధవరెడ్డి, కరెంట్ రాజు, రాఘవేందర్, రాకేష్, మహేష్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు, గణేష్,రమేష్‌నాయక్, చంద్రశేఖర్, రమేష్‌గౌడ్, హసన్, కొండలుయాదవ్,జగన్, షఫీ,శేఖర్,రంజిత్‌రెడ్డి, శివకృష్ణ, శ్రీనునాయక్, రాహుల్, మహేష్, భాస్కర్, రాథోడ్ కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.



## రైతులు పండించిన ప్రతిధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



**లింగాల,నవంబరు 24 ప్రభాతవార్త:** రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సింగిల్‌విండో ఛైర్మన్ హనుమంతురెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో ఛైర్మన్ హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులుతమ ధాన్యాన్నిదళారులను నమ్మి పోసపోకుండా కొనుగోలు కేంద్రంలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వరి మద్దతు ధర గ్రేడ్ ఎ రకం రూ.2060, గ్రేడ్‌బి రకం రూ. 2040 ప్రకటించిందని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రైతును రాజును చేయడమే లక్ష్యంగా రైతు భీమా,రైతుబంధు రైతాంగానికి సాగునీరు అందిస్తున్న ఘనత రాష్ట్రానికి దక్కిందన్నారు. రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రవిశంకర్, సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ వెంకటగిరి, మండల వ్యవసాయ అధికారి నాగార్జునరెడ్డి, ఏఈఓ శివానంద్, సీఈఓ పాండు, సింగిల్‌విండో డైరెక్టర్ శంకర్‌నాయక్, అల్లెశ్రీనివాసులు, టిఆర్ఎస్ నాయకులు మాధవులుగౌడ్, టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి 500 సిమెంట్ బస్తాల విరాళం



జక్కుల చిన్న జంగయ్యయాదవ్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**కల్వకుర్తి, నవంబర్ 24, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని భైరాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వావిళ్ల సంజీవ్ కుమార్‌యాదవ్, జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్‌లు సంయుక్తంగా 500 సిమెంట్ బస్తాలను విరాళంగా అందిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లి ఆలయంలో గ్రామస్తులతో కలిసి సంజీవ్‌కుమార్‌యాదవ్, జక్కుల చిన్న జంగయ్యయాదవ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి సిమెంట్ విరాళంగా ప్రకటించిన సంజీవ్‌కుమార్‌యాదవ్, జక్కుల చిన్న జంగయ్యయాదవ్‌లను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మల్లేష్‌యాదవ్, నాయకులు రాజుయాదవ్, వెంకటేష్‌యాదవ్, రామకృష్ణ, శ్రీనుయాదవ్, మల్లేష్‌యాదవ్, జగన్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## తడిపొడి చెత్తలపై ప్రజలకు అవగాహన



**పెబ్బేరు,నవంబర్ 24 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష ఆదేశాలతో గురువారం పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని 7వ వార్డులో స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా తడి పొడి చెత్తల పై కాలనీవాసులకు అవగాహన కల్పించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీసాయి తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి రోజు మన ఇంటిలో ఉండే చెత్తను తడి చెత్తగా, పొడి చెత్తగా వేరు చేసి వేయాలని అలాగే తడి చెత్తను ఎరువుగా మార్చుకొని ఇంటి పరిసరాలలో ఉండే మొక్కలకు ఎరువుగా ఎలా వాడుకోవచ్చునీ కాలనీవాసులకు వివరించారు. కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ ఎల్లస్వామి, మేనేజర్ గణేష్ బాబు, అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి,ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది,మెప్మాసిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడి: కేసు నమోదు

**కొత్తకోట,నవంబర్ 24 ప్రభాతవార్త:** పట్టణంలోని ఓ టీ హోటల్‌లో టీ త్రాగుతున్న తిరుపతయ్య యాదవ్‌పై రాకేష్ అనే యువకుడు గురువారం సాయంత్రం తలకు బలంగా కొట్టడంతో తీవ్రరక్తస్రావం అయినట్లు ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి తెలిపారు. గోవిందహళ్లి గ్రామానికి చెందిన తిరుపతయ్య వ్యక్తిగత పని మీద కొత్తకోటకు వచ్చి టీ తాగుతుండగా అకారణంగా దూషించి గాయపరిచినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## అభిశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగుల శిక్షణ సెంటర్ ప్రారంభం

**కల్వకుర్తి, నవంబర్24, ప్రభాతవార్త:** అభిశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం దివ్యాంగుల శిక్షణ ఇచ్చే ఇండస్ట్రీయల్ ట్రైనింగ్ సెంటర్‌ను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ దివ్యాంగులకు ఉచితంగా శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషకరమన్నారు. శిక్షణ సెంటర్‌ను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగుల శిక్షణ సెంటర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డిని శాలువాలతో సన్మానించి మెమెంటోను బహుకరించారు. కార్యక్రమంలో ఫౌండర్ ఆవుల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు

**కల్వకుర్తి, నవంబర్ 24, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, ఏపీ ప్రస్తుత ఎమ్మెల్సీ ప్రభాకర్‌గౌడ్ 67వ జన్మ దిన వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్సీ ప్రభాకర్‌గౌడ్‌ను మాజీ ఎంపీ మందా జగన్నాథ్, టోల్‌గేట్ కాంట్రాక్టర్ కొమ్మగొని శ్రీనివాస్‌గౌడ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్సీ కిశుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎంపీపీ అనిత విజయ్, వనపర్తి జిల్లా అరెకటిక సంఘం అధ్యక్షులు సీతారాంజీ,జాట్ అధ్యక్షులుమహేందర్‌సింగ్,టీడీపీ సీనియర్ నాయకులుకండె భాస్కర్‌గుప్త,చెర్కూర్ వెంకటేష్, ఓం ప్రకాష్‌లు ఉన్నారు.

## ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయాలి

**మహ్మదాబాద్,నవంబరు 24 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గురువారం మహ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కెఎం నారాయణ ఆధ్వర్యంలో ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని పోడుభూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలని రైతు రుణమాఫీ ఏకకాలంలో చేయాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టి మహ్మదాబాద్ తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కెఎం నారాయణ, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ. రాములు, ఎంపిటిసి లక్ష్మిమోహన్, మాజీ వైస్ ఎంపిపి రాధారెడ్డి, వెన్నచెడ్ సర్పంచ్ గంగుల పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులునాగయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, మైబయ్య, షఫి, పి.శ్రీనివాసులు, వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## బండరాళ్లు పడి యువకుడి మృతి

**కొత్తకోట,నవంబర్ 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అప్పరాల గ్రామ సమీపంలో బండరాళ్లను తొలగిస్తూ కురుమూర్తి (28) అనే యువకుడు గురువారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ గ్రామ సమీపంలోని గుట్టపై రాళ్లను తొలగిస్తుండగా రాయి తలకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య మాధవి ముగ్గురు సంతానం ఉన్నారు.

## పాలమూరు యూనివర్సిటీ టాపర్ శ్రావణికి గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్

**వనపర్తి టౌన్,నవంబర్ 24 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీలో జరిగిన మూడవ స్నాతకోత్సవం కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ సౌందర రాజన్ ముఖ్య అతిథిగా హాజరై యూనివర్సిటీ టాపర్ గా నిలిచిన ఎస్వీఎంఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థిని శ్రావణి ని ఆమె అభినందించి గోల్డ్ మెడల్ అందజేశారు. 2019 సంవత్సరానికి గాను బీకం కంప్యూటర్స్ లో 88.5% మార్కులు సాధించి యూనివర్సిటీ టాపర్ గా నిలిచిందని కళాశాల ప్రిన్సిపల్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ను కళాశాల సిబ్బందితో కలిసి ప్రిన్సిపల్ నాగరాజు ఘనంగా సన్మానించారు.

## గండీడ్‌లో కాంగ్రెస్ పోరుబాట

**గండీడ్,నవంబరు 24 ప్రభాతవార్త:** గండీడ్‌లో కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహారావు ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెస్ పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే టి. రామ్‌మోహన్‌రెడ్డి, టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి రాములు, జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షులు ఎ.జితెందర్‌రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు గంగుల పుల్లారెడ్డి, మహ్మదాబాద్, కుల్కచర్ల పార్టీ అధ్యక్షులు నారాయణ, ఆంజనేయులు ముదిరాజ్, మాజీ వైస్ ఎంపిపి రాధారెడ్డి, కిసాన్‌సెల్ అధ్యక్షులుసి.మన్యపురెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ వి.బాలస్వామి, శేఖర్ గౌడ్, జె. వీరన్న, వెంకట్ యాదవ్, శశిందర్‌గౌడ్, కొండాపూర్ తిరుపతయ్య, పగిడ్యాల రవిందర్‌రెడ్డి, కొట్యానాయక్, మల్కయ్య, రాంరెడ్డి, చెక్క నర్సింలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**గండీడ్,నవంబరు 24 ప్రభాతవార్త:** చిన్నప్పటి నుంచి క్రమశిక్షణ అలవర్చుకుని ఉన్నత లక్ష్యాల సాధనకు కష్టపడాలని తువ్వగడ్డ తండా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేందర్‌రెడ్డి అన్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా విధులను నిర్వర్తించారు. చదువుతో పాటు ఇతర రంగాల్లో ప్రతిభ కనబర్చాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లోనే మగబిడ్డకు జన్మనిచ్చిన మహిళ

**లింగాల,నవంబరు 24 ప్రభాతవార్త:** పురిటి నొప్పులు రావడంతో మహిళ అంబులెన్స్‌లోనే నడిరోడ్డుపై మగబిడ్డకు జన్మనిచ్చిన సంఘటన లింగాల మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం లింగాల మండలానికి చెందిన గుడిమౌనిక నెలలు నిండడంతో గురువారం ఉదయం పురిటి నొప్పులు వచ్చాయి. నొప్పులు అధికమవడంతో లింగాల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తీసుకెళ్లారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మౌనికకు పిండం అడ్డం తిరిగిందని చెప్పడంతో అక్కడినుంచి నాగర్ కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సిబ్బంది సూచించారు. నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి వెళ్లడానికి అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో అంబులెన్స్ కమ్యూనిటి హెల్త్ సెంటర్ చేరుకుని ఆసుపత్రికి తీసుకెళ్తుడగా మౌనికకు పురిటి నొప్పులు అధికమవడంతో వైద్యుల సలహా, సూచనల మేరకు బాకారం స్టేజీ సమీపంలో 108 సిబ్బంది పురుడు పోశారు. మౌనిక మగబిడ్డకు జన్మనిచ్చింది. మగబిడ్డకు జన్మనివ్వడంతో పాటు తల్లి,బిడ్డ క్షేమంగా ఉన్నారు. దీంతో 108 సిబ్బందిని పలువురు అభినందించారు. అత్యవసర సమయంలో ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని ఈఎంటి శివశంకర్ తెలిపారు.